# ఒక దీపం వెలిగింది


కథ



## బండారు పురుషోత్తం

ఆ రోజు ఆదివారం. ప్రెస్‌క్లబ్బులో వార పత్రిక పేజీలు తిరగేస్తున్నాను. విసుగు పుట్టింది. ఒక మూల వున్న కుర్చీలో ఒంటరిగా కూర్చున్నాను. నా జేబులోని చిన్న సైజు పుస్తకం తీసి, వ్రాయ వలసిన వార్తలను వ్రాసుకొంటున్నాను. ఎక్కడో చాన్ని గొంతుకలో "సుందరం గారూ" అంటూ ప్రకాశం పిలవడం వినిపించింది. ఆయన మేడ మీద గది నుంచి మెట్లవైపు దిగి వస్తూ నన్ను పిలుస్తున్నారు. నేను బదులివ్వడానికి తల తిప్పేంతలో తనే నా దగ్గరకు వచ్చేశారు. "సుందరం గారూ. మీ కోసం ఒక వ్యక్తి మీ అడ్రసు పట్టుకొని ఉదయం ఎనిమిది గంటలప్పుడు వచ్చాడు. యస్.వి యూనివర్సిటీ సెనేట్ హాల్‌లో షేక్ స్పియర్ రచనల మీద ఉపన్యాసం యివ్వబోతున్నారట. మీకు వీలయితే ఉపన్యాసానికి రమ్మన్నారు. పది గంటలకు ఉపన్యాసం ప్రారంభమవుతుంది. పన్నెండు గంటలకు ఉపన్యాసం పూర్తవగానే మిమ్మల్ని కలిసి మాట్లాడుతారట. ఈవిజిటింగ్ కార్డు తన చొక్కా జేబు నుంచి తీసి నాకిస్తూ "మీకిమ్మన్నారు" అన్నాడు. మళ్ళీ వెనక్కి తిరిగి "ఒకవేళ మీకు లేలులేక మీరు రాలేని పరిస్థితిలో, సాయంకాలం నాలుగు గంటలకు తనే వచ్చి మాట్లాడుతారుట" అంటూ హాల్లోని తన టేబుల్ సొరుగులోని తన హీరోహోండా తాళం చెవులు తీసుకొన్నాడు.

నాకు ఈ సస్పెన్స్ త్వరంగా ఛేదించాలని వుంది. వెంటనే అతనిచ్చిన విజిటింగ్ కార్డులోని పేరును చూచాను. డాక్టర్ టి.నటరాజన్, యం.ఎ, పి.హెచ్‌డి, మద్రాసు యూనివర్సిటీ, చెన్నై అని వుంది. ఏమీ బోధ పడలేదు. తను ఎవరో, ఎక్కడ పరిచయమయ్యాడో తెలియలేదు. నాచేతి గడియారం వంక చూచుకొన్నాను. టైము పదిన్నర అయింది. ప్రకాశం, "వెళ్దాం



"మాస్టారూ" అన్నాడు తను వాహనం తాళం తీస్తూ, నేను "సరే" అన్నాను. ప్రకాశం హీరోహోండా స్టార్టు చేశాడు. నేను అతని వెనుక సీట్లో కూర్చున్నాను. కొత్త వాహనం నున్నటి తారురోడ్డు మీద గుర్రున దూసుకుపోయింది. యూనివర్సిటీ చేరుకొన్నాం. జనం కిటకిటలాడుతున్నారు. సెనేట్ హాలు పూర్తిగా నిండిపోయింది. ప్రెస్‌కని కేటాయించిన ముందరి సీట్లలో ఒకటి, రెండు మాత్రం కాళీగా వున్నాయి. ఇక ఆలస్యం చేస్తే, అవి కూడా నిండిపోయే పరిస్థితి వూహించి, ప్రకాశం, న ఏను త్వరత్వరగా లోపలికి వెళ్ళాలని హాలు ద్వారం గుండా లోపలికి వెళ్ళబోతున్నాము. "పట్టాబి" హాలు లోపలి నుంచి బయటకు వస్తున్నాడు. అతను నేను పని చేసే పత్రికలోనే విలేకరిగా వున్నాడు. నన్ను చూడగానే "మాస్టారూ మీ కోసమే చూస్తున్నాను. అన్నమాచార్య కళామందిరంలో మేడసాని మోహన్ గారి అష్టావధానం జరుగుతున్నది. అది నా పరిధిలోనిదైనా. సంస్కృతాంధ్ర భాషలలో మంచి ప్రవేశమున్న మీరు ఆ ప్రోగ్రామ్ కవర్ చేస్తే, మంచి ఆర్టికల్ తయారవుతుంది. నేను ఈ షేక్ స్పియర్ రచలన మీది ఆంగ్లోపన్యాసానికి హాజరై ఈ శీర్షికను కవర్ చేస్తాను. కాదనకండి మాస్టారూ" అంటూ దీనంగా అడుగుతున్నాడు. నేను హాలు లోపలికి వేయబోయే కాలును వెనక్కి తీసుకున్నాను. ఒకే పత్రికలో పని చేస్తూ ఇలాంటి సందర్భాల్లో ఒకరికొకరు సాయం చేసుకోకపోతే సభ్యతగా వుండదు. అందుకని "నటరాజన్" గారిని నాల్గు గంటలకు యింటి దగ్గర కలవమను" అని ప్రకాశంకు చెప్పి. పట్టాబి వాహనం చేతక్ తీసుకొని నేను అన్నమాచార్య కళా మందిరానికి వెళ్ళిపోయారు.

"నన్ను క్షమించండి మాస్టర్, మీరు నటరాజన్ గారిని కలవటానికి వస్తున్నట్లు నాకు చెప్పి వుంటే మిమ్మల్నికాక, అష్టావదానానికి ప్రకాశంనైనా పంపి వుండే వాడిని. మీ అవసరం తెలుసుకోకుండా మీకు నా పని అప్పగించినందుకు నన్ను క్షమించండి మాస్టారూ" అన్నాడు. "పరవాలేదు లేవోయ్, అప్పటికే పదకొండు గంటలైంది. ఇంకా ఆలస్యం చేస్తే అక్కడికి వెళ్ళి నేనేం కవర్ చేసేది. అందుకే వేగంగా వెళ్ళిపోయాను. అంతసేపూ మా సంభాషణ ఎప్పుడు ఆగుతుందా అని ఎదురు చూస్తున్న నటరాజన్ "మాస్టారూ" అంటూ నా కాళ్ళ మీద పడి నమస్కరించాడు.

నేను కళ్ళు తెరిచి చూచేటప్పటికి మగతగా వెంది, భోజనం చేసి పడుకున్న వాడిని, అలాగే నిద్రపయూరు. వాచీ చూచుకున్నాను. నాలుగు పదిహేనైంది. నటరాజన్ గారిని రమ్మన్నాం. అతను వచ్చే సమయమైంది అనుకొంటూ స్నానాల గదికెళ్లి ముఖం కడుక్కొని, బట్టలు మార్చుకొని దినపత్రిక తిరగేస్తు సోపాలో కూర్చున్నాను. "ఈ నటరాజన్ ఎవరో తెలుసుకోవాలని చాలా వుత్కంటగా వుంది" అనుకుంటూ ఆలోచిస్తున్నాను. యింతలో గేటు తీసిన చప్పుడైంది. ఓ కొత్త వ్యక్తిని వెంటబెట్టుకొని పట్టాబి వచ్చాడు. పట్టాబిని చూడగానే "ఏం? పట్టాబీ నువ్వు వచ్చావు? అంటూ ప్రశ్నించాను. అతని వెంట వచ్చినది నటరాజనై వుంటాడని తెలుస్తూనే వుంది.

"నన్ను క్షమించండి మాస్టర్, మీరు నటరాజన్ గారిని కలవటానికి వస్తున్నట్లు నాకు చెప్పి వుంటే మిమ్మల్నికాక, అష్టావదానానికి ప్రకాశంనైనా పంపి వుండే వాడిని. మీ అవసరం తెలుసుకోకుండా మీకు నా పని అప్పగించినందుకు నన్ను క్షమించండి మాస్టారూ" అన్నాడు. "పరవాలేదు లేవోయ్, అప్పటికే పదకొండు గంటలైంది. ఇంకా ఆలస్యం చేస్తే అక్కడికి వెళ్ళి నేనేం కవర్ చేసేది. అందుకే వేగంగా వెళ్ళిపోయాను. అంతసేపూ మా సంభాషణ ఎప్పుడు ఆగుతుందా అని ఎదురు చూస్తున్న నటరాజన్ "మాస్టారూ" అంటూ నా కాళ్ళ మీద పడి నమస్కరించాడు. వెంటనే అతనిని లేవనెత్తి, "ఎవరు మీరు?" అని ప్రశ్నించాను. "నేను మాస్టారు, నటరాజన్‌ని నన్ను "నట్టూ" అని పిలిచేవారు. "మీరు నాకు పుస్తకాలు కొనిచ్చి మా నాన్న గారికి చిన్న ప్లాస్టిక్ సామానుల అంగడి, పెట్టించారు. ఆయన పేరు సారంగపాణి. నేను చెన్నై నుంచి వస్తున్నారు." అన్నాడు.

"నేను నట్టూని" అని అతడనగానే, చెన్నైలోని వల్లువరుకోట గుర్తుకు వచ్చింది. అప్పుడు చెన్నైలో జరిగిన విషయాలన్నీ సినిమా రీలు లాగ నా కళ్ళ ముందు తిరుగసాగింది.

చెన్నైలో "వల్లువరుకోట" ఒకటి వుంది. అది చాలా బావుంటుందని అధునాతనంగా నిర్మించినదైనా పురాతన శిల్పకళా ఛాతుర్యం వుట్టి పడుతుందని నా స్నేహితులు చెప్పేవారు. నేను చెన్నై చాలసార్లు వెళ్ళాను. ఎప్పుడూ దానిని చూడలేకపోయాను. తమిళంలో దాన్ని "వల్లువరుకోట్టం" అంటారు. ఒకసారి చెన్నైకి వెళ్ళినప్పుడు ఆ కోటను చూడటం తప్పిపోకుండా వుండాలని, వెళ్ళేటప్పుడు నా భార్య శకుంతలను, పిల్లలు రవీ, రమణీలను తీసుకొని వెళ్ళాను. వెళ్ళిన మొదటి రోజు పూర్తిగా ఆఫీసు పనులతో సమయం గడిచిపోయింది. వెళ్ళిన మొదటి రోజు పూర్తిగా నా ఆఫీసు పనులతో సమయం గడిచిపోయింది. మా ఆవిడ పిల్లలు హోటలు గదిలోనే వుండిపోయారు. ఆరోజు రాత్రి నేను రాగానే పిల్లలు, "ఎందుకు ఆలస్యమయింది"? అని నిలదీసారు. "గదిలో వుండటానికైతే ఇంత దూరం రావాలా? ఇంట్లోనే వుండొచ్చు గదా?" అని మా ఆవిడ వంతపాడింది. నా పనుల తొందరలో ఆ రోజు నేను రావడానికి కుదరలేదని వాళ్ళకెలా నచ్చచెప్పి సముదాయించాను.

మరుసటి రోజు వుదయం, అందరూ త్వరత్వరగా తయారైపోయారు. తొమ్మిదింటికే ఒక ఆటో చేయించుకొని మెరీనా బీచ్‌కి వెళ్ళాము. ఆ రోజు ఎండ అంతగా లేదు. మేఘాలు కమ్ముకొని సూర్యకిరణాలు చాలా పల్చగా వున్నాయి. నీలిరంగు సముద్రంలోని ఆటుపోటులు తీరాన్ని తాకడాన్ని పిల్లలు చాలా తృప్తిగా చూచారు. సుమారు ఒకగంటపైగా అక్కడ గడిపాము. పదకొండు గంటలకు అక్కడ నుండి "వల్లువరుకోట'కు చేరుకొన్నాము. "వల్లువరుకోట" అంటే "తిరువల్లువరు' అనే మహాత్ముని పేర నిర్మించిన కోట అని అర్థం. ఆయన 'తిరుకురల్" అనే గొప్ప గ్రంథాన్ని రచించాడు. అది మానవ సమాజానికి ఎంతగానూ ఉపయోగపడే సూక్తులతో నిండి వుంది. ఈ విషయాలన్నీ పిల్లలు చాలా శ్రద్ధగా తెలుసుకొన్నారు. అక్కడే రాతి రథానికి నఖలు అనిపించె విధంగా అధునాతనంగా, సిమెంటుతో నిర్మించిన రథము వుంది. పిల్లలు, నా భార్య దాని చుట్టూ తిరుగుతూ చాలా ఆసక్తిగా చూచారు. అక్కడే ఒక చిన్న పిపాడు మా వెంటబడి అడుక్కుంటున్నాడు. అతనికి ఏడు సంవత్సరాల వయస్సుంటుంది. మా ఆవిడ ఒక రూపాయి నాణెం వేసింది.



వాడు వెళ్ళలేదు, పిల్లల వెంట, నా వెంట పడ్డాడు. నేను క్లాసు తీసుకొన్నాను. "చక్కగా వున్నావు ఏదైనా పని చేసుకోరాదా?, లేదా, చక్కగా చదువుకోరాదా?" అన్నారు. "మా నాన్నకు ఒక కాలు లేదు, తనని కూడా నేనే పోషించాలి" అంటూ వచ్చీరాని తెలుగులో వివరించాడు. వాడికో పది రూపాయల నోటిచ్చి "మీనాన్న ఎక్కడో చూపించు, మాట్లాడుతానని" అన్నాను. నన్ను రమ్మని చెప్పి, రథానికి ఆవలివైపు తిన్నె మీద కూర్చుని వున్న తన దగ్గరకు తీసుకొని వెళ్ళాడు.

చిన్న పిల్లలు, చదివించితే ఎంత గొప్ప చదువైనా వారికి అబ్బుతుంది. కేవలం మన చేయవలసిందల్లా, వారికి చదువుకునే అవకాశం యివ్వటం మాత్రమే. ఇది నా అభిప్రాయం. స్నేహితులతో చర్చించేటప్పుడు ఎన్నిసార్లు ఈ విషయం ప్రస్తావనకొచ్చింది. చిన్న పిల్లలు చదివే అవకాశం లేకనే సోమరిపోతులుగా, దొంగలుగా, మోసగాళ్ళుగా మారిపోతున్నారు. మనం చేతనైన సాయం చేసి, ఒక్కొక్కరు ఒక్క పిల్లవాడికి చదువుకోవడానికి అవకాశం కల్పిస్తే, దేశంలోని ఎంతో మంది పిల్లలు, చదివి గొప్ప వారవుతారని నా అభిప్రాయం.

మా ఆవిడ నన్ను పక్కకు పిలిచి "అంత డబ్బు యిస్తున్నారు, వాడు పిల్లవాడిని చదివిస్తాడా? నాకేమో నమ్మకం కలగటం లేద"న్నది. అందుకు నేనొక మాటన్నాను. "మనం చేసే ప్రయత్నం, మనం చేస్తాం, వాళ్ళు ఎలా చేసినా మనం బాధ పడరాదు. ఆ విధంగా ఫలితమాశించకుండా నిశ్చయం చేసుకొని వాళ్ళకు నేనా డబ్బును యిచ్చాను" అన్నాను. మా ఆవిడ మారు మాట్లాడలేదు. నేను పిల్లవాడిని దగ్గరకు పిలిచాను. వాడు వచ్చి నా దగ్గర నిలబడ్డాడు.

అక్కడ కూర్చోని వున్న తను అంతవయసైన వాడేమీ కాదు. నడి వయస్సు వుంటుంది. ఒక కాలు లేదు. అతని తగ్గరకు వెళ్ళాను. "వీడు నీ కొడుకా?" అన్నాను. "అవున"న్నాడు. "కాలేమయింది?" అన్నాను. అతనికి తెలుగు బాగా వచ్చు, తెలుగులోనే బాగా మాట్లాడుతున్నాడు. "కాలికి గాయమయింది. సెప్టిక్ అయింది, వైద్యులు కాలు తీసేయాలని" అన్నారు. లేకుంటే ప్రాణానికి ప్రమాదమన్నారు. అట్లే తీయించేసుకొన్నాను. "అయితే ఇదేమిటి? అడుక్కోవటం? ఏదైనా వ్యాపారం చేసుకొని పిల్లవాడిని చదివించరాదా?" అన్నాను. కొంతసేపే నిశ్శబ్దంగా వుండి, తరువాత "వ్యాపారాలకి పైసలు, కావద్దా బాబు" అన్నాడు. "పెద్ద పెద్ద వ్యాపారాలు వద్దయ్యా, చిన్న ప్లాస్టిక్ సామానుల వ్యాపారం లాంటివి చేయలేవా?" అన్నాను. వెంటనే "దానికైనా ఐదారు వందలు కావాలి బాబు, ఎవరిస్తారు?" అన్నాడు. ఆలోచించాను, అతను మంచి వాడిలా వున్నాడు. ఏదో విధి లేక ఈ వృత్తిలోకి దిగినట్లు నాకనిపించింది. వెంటనే నా పర్సు తెరచి నా ఆఫీసు పని కోసం తెచ్చిన డబ్బులో మిగిలిన నోట్లు తీసి లెక్క పెట్టాను. అవి సరిగ్గా ఒక వెయ్యి రూపాయలున్నాయి. అవి తీసి అతనికిచ్చి "చిన్న అంగడి పెట్టుకొని పిల్లవాడిని చదవిస్తానంటే, ఈ డబ్బు తీసుకో" అన్నాను. "దండాలు దొరా", అంటూ నా కాళ్ళు పట్టుకొని కళ్ళ కద్దుకొన్నాడు. నా చేతిలోని డబ్బు తీసుకొన్నాడు. ఆలాగే చదివిస్తా దొరా" అంటూ, డబ్బును తన చొక్కా జేబులో దాచుకొన్నాడు. అతని పేరు సారంగపాణి, అతని కొడుకు పేరు "నట్టూ"

మా ఆవిడ నన్ను పక్కకు పిలిచి "అంత డబ్బు యిస్తున్నారు, వాడు పిల్లవాడిని చదివిస్తాడా? నాకేమో నమ్మకం కలగటం లేద"న్నది. అందుకు నేనొక మాటన్నాను. "మనం చేసే ప్రయత్నం, మనం చేస్తాం, వాళ్ళు ఎలా చేసినా మనం బాధ పడరాదు. ఆ విధంగా ఫలితమాశించకుండా నిశ్చయం చేసుకొని వాళ్ళకు నేనా డబ్బును యిచ్చాను" అన్నాను. మా ఆవిడ మారు మాట్లాడలేదు. నేను పిల్లవాడిని దగ్గరకు పిలిచాను. వాడు వచ్చి నా దగ్గర నిలబడ్డాడు. "చూచావుగా మీ నాన్నకు డబ్బిచ్చాను. నీవు బాగా చదుకోవాలి" అన్నాను. వాడికేం చెప్పాలో తెలియలేదు. వాడి కళ్ళల్లో మాత్రం సంతోషం కొట్టిచ్చినట్లు కనుపిస్తున్నది. వాడిని తీసుకొని ఆ దగ్గర్లోని పుస్తకాల గదికి వెళ్ళాము. కొన్ని నోట్సులు, పేనా, పెన్సిలు వగైరా కొనిచ్చాను. "ఈవే నట్టూని స్కూల్లో చేర్పించమని" వాళ్ళ నాన్నకు చెప్పి, మేము మా గదికి తిరిగి వచ్చాము.

ఆలోచనా తరంగాల నుంచి తేరుకొని ఈ లోకంలోకి వచ్చాను. "మాస్టారూ గుర్తుకొచ్చిందా?" అంటున్నాడు. నట్టు అనే, నటరాజన్ ఆ పిల్లవాడే ఇంతవాడయ్యాడన్నమాట. ఆ రోజు వాళ్ళ నాన్న సారంగపాణి వాలకం చూచినప్పుడు, నాకు ఏమాత్రం నమ్మకం కలుగలేదు. ఇతను వీడిని చదివిస్తాడా? అని అనుమానపడ్డాను. నేనొక చిన్న ప్రయత్నం చేసాను. అది 'నట్టూ'ని యింత వాడిని చేస్తుందని కలలో కూడా వూహించలేదు. నా కన్నులు మహదానందంతో నిండిపోయింది. కొసల్లో నీళ్ళను చిమ్మింది. కుర్చీ మీది తువ్వాలుతో నా కళ్ళను తుడుచుకున్నాను. మరునాడు నటరాజన్ గారు మాస్టారు యింటిల్లిపాదికి విందు ఏర్పాటు చేసాడు. మాస్టారు గారి భార్య అనుమానించినట్లు గాకుండా, ఆ పిల్లవాడు అంత ఎత్తుకు ఎదిగినందుకు ఆమె బాగా సంతోషించింది. అప్పుడు చెప్పాడు నటరాజన్ "మాస్టారూ, మీరిచ్చిన డబ్బుతో చిన్న అంగడి పెట్టుకొన్నాము. అదే అంతకంతకు పెరిగి పెద్ద బట్టల దుకాణమయింది. మీరొకసారి చెన్నైకి వచ్చి మా నాన్నగారిని చూడాలని ఆయన కోరిక. మా వున్నతికి కారణం మీరు మా యింట వెలిగించిన దీపం" అన్నాడు. సుందరం మాస్టారు సంతోషంతో వుబ్బితబ్బిబ్బవుతూ నటరాజన్ను తన గుండెలకు హత్తుకున్నాడు. ప్రకాశం, పట్టాభీల కళ్ళు ఆనంద భాష్పాలతో నండిపోయింది. "ఒక దీపం వెలిగింది" పట్టాబి మెల్లగా అన్నాడు.